# ఖతార్‌లోని దోహా చేరుకున్న ప్రధాని

ఫిబ్రవరి 14, 2024

ఖతార్‌లో అధికారిక పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు దోహా చేరుకున్నారు. ప్రధానమంత్రి ఖతార్‌కు ఇది రెండవ పర్యటన, ఆయన మొదటిసారి జూన్ 2016లో ఖతార్‌ను సందర్శించారు.

2. ఘనత వహించిన శ్రీ సోల్తాన్ బిన్ సాద్ అల్-మురైఖి, విదేశాంగ శాఖ రాష్ట్ర మంత్రి, విమానాశ్రయంలో, ప్రధానమంత్రిని స్వాగతించారు..

3. తన రెండు రోజుల పర్యటన సందర్భంగా, ఈరోజు రాత్రి ఖతార్ ప్రధాన మంత్రి షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్రహ్మాన్ అల్ థానీ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు ప్రధాన మంత్రి హాజరవుతారు. ఫిబ్రవరి 15న, ప్రధాన మంత్రి ఖతార్ అమీర్, ఘనత వహించిన షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో సమావేశమవుతారు మరియు ద్వైపాక్షిక అలాగే ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యలపై చర్చలు జరుపుతారు.

**దోహా**
**ఫిబ్రవరి 14, 2024**